## :: “శ్రీమద్రామాయణం – **బాలకాండ** – సకలసంపత్ప్రదం” ::

### :: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 27.08.2021 ::

### :: గానం : పద్మవిభూషణ్ – డా॥ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం ::

**01.** పల్లవి : ఇతఁడు రామునిబంటు ఇతని కెవ్వ రెదురు ।
చతురత మెఱసె నిచ్చట హనుమంతుఁడు ॥ ॥ ఇతఁడు ॥

**02.** చరణం : అకాస మంతయు నిండి అవ్వలికిఁ తోఁక చాఁచి ।
పైకొని పాతాళానఁ పాదాలు మోపి ।
కైకొని దశదిక్కులు కరములఁ కబళించి ।
సాకారము చూపినాఁ డిచ్చట హనుమంతుఁడు ॥ ॥ ఇతఁడు ॥

**03.** చరణం : కొంచఁక సురలు రోమకూపముల విహరించ ।
ముంచి ధ్రువమండలము మొగమై యుండ ।
యెంచఁగ లోకములెల్లా యెడనెడ సందులుగా ।
చంచు మెరసినాఁ డిచ్చట హనుమంతుఁడు ॥ ॥ ఇతఁడు ॥

**04.** చరణం : గరిమ రవిచంద్రులు కర్ణకుండలములుగా ।
ధరణి మేరువు కటితటము కాఁగా ।
ఇరవుగా శ్రీ వేంకటేశుని సేవకుఁడై ।
బెఱసె నిచ్చట ఇదె పెద్ద హనుమంతుఁడు ॥ ॥ ఇతఁడు ॥

\- - -